## ధర్మవరం సర్వేనెంబర్ 650.2లో అక్రమకట్టడాలను తొలగించాలి...!



కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న ప్లంబర్స్ అసోషియేషన్, సీపీఐ నాయకులు

ధర్మవరం, జూన్ 5(ప్రభాతవార్త)

ధర్మవరంలోని ఎర్రగుంట సర్కిల్ ప్రాంతంలో ఉన్న సర్వేనెంబర్ 650.2లో అక్రమకట్టడాలను తొలగించాలని ప్లంబర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గోవిందరాజులు, కార్యదర్శి లక్ష్మీనారాయణ,సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిమధులు మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు విన్నవించారు. ఈమేరకు గురువారం కమిషనరుకు వారు వినతిపత్రం అందజేశారు. ప్లంబర్స్ అసోషియేషన్, సీపీఐ నాయకులు 650.2లో అవినీతి అక్రమాలపై ధర్నాలు, రిలేదీక్షలు ఉద్యమాలు చేపట్టామన్నారు. దీంతో రెవిన్యూఅధికారులు స్పందించి 650.2లో అనర్హులపట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారోవారికివెంటనే పట్టాలు మంజూరుచేస్తామని డిప్యూటీ తహసీలార్ సురేశ్ తెలిపారన్నారు.కావున 650.2లో అక్రమ కట్టడాలను తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీచేనేత కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సకలరాజ, ఏఐటీయూసీ కార్మికసంఘం నాయకులు ఎర్రంశెట్టిరమణ, సీపీఐపట్టణ కార్యదర్శి రవికుమార్, ప్లంబర్స్ అసోషియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోండి ఏఓ వీరనరేష్

గుడిబండ జూన్ 5 ప్రభాతవార్త



వేరుశనగ కాయలను పరిశీలిస్తున్న ఏఓ

మండలంలోని రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ రైతులను కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ ధరతో నాణ్యమైన విత్తన వేరుశనగ కాయలను రైతులకు అందిస్తోందని ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలోని గుడిబండ,చిగతుర్పి కరికెర,కొంకల్లు, రాళ్ళపల్లి తదితర రైతు సేవా కేంద్రాలలో విత్తన వేరుశనగ కాయలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దళితవాడ వాసులకు స్మశాన వాటికకు భూమిని ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూన్ 5 ప్రభాతవార్త ,



దళితవాడ వాసులకు స్మశాన వాటిక భూమిని చూపిస్తున్న విఆర్ఓ, హారతి , సర్వేర్ వసీం ఖాన్

మడకశిర మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు స్మశాన వాటిక ఏర్పాటుకు స్థలం ఎంపిక చేసినట్లు వీఆర్వో జిహెచ్ , హారతి , సర్వేయర్ వాసీం ఖాన్ , బుధవారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు,, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి మెలవాయి ఎస్సీ కాలనీలో రాత్రి అక్కడి ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా మెలవాయి ఎస్సీ కాలనీ వాసులు అనేక సంవత్సరాలుగా తమకు స్మశాన వాటిక లేదని దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు తెలియజేయడంతో వెంటనే వారు స్పందించి.అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని దళితవాసులకు స్మశాన వాటికకు కేటాయించాలని నిన్నటి దినం ఆదేశించడం జరిగిందన్నారు. 24 గంటల్లోగా అధికారులు తాసిల్దార్ కరుణాకర్ గౌడ్ ఆదేశాల మేరకు వీఆర్వో జిహెచ్ హారతి , సర్వేర్ వాసీం ఖాన్ మెళవాయి గ్రామ సమీపంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి ఎస్సీ కాలనీ వాసులకు ఈ స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు.. దీనితో కాలనీ వాసులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల్ తిప్పేస్వామి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ కూడా ప్రజాప్రతినిధులు తమ కాలనీకి వచ్చి వారితో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని ఈ తరహాలో త్వరతగతిన పరిష్కరించడం ఎప్పుడూ చూడలేదని హర్షాన్ని వ్యక్తం చేశారు.

## ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

గుంతకల్లు, జూన్ 5 ప్రభాతవార్త



గ్రంథాలయ అధికారి కమ్మన్నను సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నిర్వహించిన ముగింపు సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంథాలయాధికారి పి. కమ్మన్న మాట్లాడుతూ 40 రోజుల నుండి విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, గణితం స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు వ్యాకరణం, డాన్స్, యోగాపై శిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ ఇచ్చిన శిక్షకులను, గ్రంథాలయాధికారి కమ్మన్నను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు గ్రహిత సుప్రసిద్ధ చిత్రకారుడు కె.శ్రీధరన్, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, బి.కుళ్లాయప్ప, విశ్రాంత ఉపాధ్యాయులు గంగరాజు, శాంతపాల్, ఆంగ్ల భాష శిక్షకులు భువనకుమార్, సహాయ గ్రంథాలయ అధికారిని హేమలత, సిబ్బంది రాము పాల్గొన్నారు.

## ధర్మవరంలో జూనియర్ మహిళల హాకీ జిల్లా జట్టు ఎంపిక...!

ధర్మవరం, జూన్ 5(ప్రభాతవార్త)



జూనియర్ మహిళల హాకీజట్టుకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీ నుండి 8వతేదీ వరకు భీమవరంలో జరగనున్న 15వ రాష్ట్ర స్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనేజట్టును హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు,జిల్లా సెక్రటరీ బంధనాథం సూర్యప్రకాశ్, జిల్లా అధ్యక్షుడు బీవీ శ్రీనివాసులు గురువారం ప్రకటించారు. జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియ ఈనెల 1వతేదీన స్థానిక ప్రభుత్వబాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. జట్టులో సభ్యులుగా సింధు, ప్రవిత మధురిమాబాయ్,వైష్ణవి, హేమ, దివ్య, నసీమా, వర్ష, హర్షిత, నవ్యశ్రీ, దుర్గ,శివగంగా, శ్రీలేఖ, మోక్షిత, గుణశ్రీ, వరలక్ష్మీ, ఉషశ్రీలు ఉన్నారు. ఈ జట్టుకు కెప్టెన్గా సింధు, కోచ్, మేనేజర్ మారుతీకుమార్, అరవింగౌడ్లు వ్యవహరించనున్నట్టు తెలి పారు. ఎంపికైనజట్టును జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులతోపాటు గౌరవాధ్యక్షులు బండివేణుగోపాల్, పల్లెంవేణుగోపాల్, ఉపాధ్యక్షులు ఉడుములరాము, జిల్లా జాయింట్ సెక్రటరీ అరవిందగౌడ్, జిన్నేచంద్ర, ఉడుములకిరణ్, అస్లాం, రాఘవేంద్ర, అంజన్న, మారుతీ, అమునుద్దీన్, ఇర్షాద్, జిల్లా స్పోర్ట్ అథారిటీ కోచ్ హస్సేన్లు అభినందించారు.

## గోవధను అరికట్టాలి విహెచ్పి అధ్యక్షులు రవి చంద్ర

కనేకల్లు , జూన్ 05 ప్రభాతవార్త

హిందువులు పరమ పవిత్రంగా, దేవతగా, తల్లిగా భావించి గోమాతగా పిలవబడే గోవులను పండుగల పేరుతో వధించడం హిందువుల మనోభావాలను భంగం కలిగించడమేనని విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నది. గోవధను అరికట్టాలని ఎస్సైకి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రవి చంద్ర వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడం, చట్ట వ్యతిరేకంగా తరలించడం, బహిరంగ ప్రదేశాలలో పశువులను వధించడం లాంటివి చేయకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తూ విశ్వ హిందూ పరిషత్ శాఖ కనేకల్ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. గోవుల అక్రమ రవాణా లేదా వధించడం లాంటి చర్యలను గమనించినప్పుడు ప్రజలు పోలీసులకు గాని లేదా డయల్ 100 కు గాని లేదా విశ్వ హిందూ పరిషత్ దృష్టికి గాని తీసుకురావాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ శాఖ కనేకల్ అధ్యక్షులు డోన్ రవి చంద్ర, ఉపాధ్యక్షుడు దత్త తిప్పేస్వామి , ప్రధాన కార్యదర్శి బారిక నాగరాజు, భజరంగ్ దళ్ సంయోజక్ రాచర్ల రమేష్, కోశాధికారి కురుబ మణికంఠ, భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ కురుబ తిప్పేస్వామి మరియు కార్యవర్గ సభ్యులు డీ. మనోజ్, కే. వరుణ్, వై. రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నరు

## పచ్చదనం పరిరక్షణలో భాగస్వామ్యులుకండి...!

### పట్టణ ప్రజలకు పిలుపునిచ్చిన బిజెపి నాయకులు...!

ధర్మవరం, జూన్ 5(ప్రభాతవార్త)



మొక్కలను నాటుతున్న బీజేపీనాయకులు

పచ్చదనం పరిరక్షణలో అందరు భాగస్వామ్యులు కావాలని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు పిలుపు నిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రదాని నరేంద్ర మోది, సీఎం చంద్రబాబు నాయడు, రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవపిలుపు మేరకు గురువారం పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మేరకు హరీశ్ బాబు మ ఎన్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, నాయకులతో కలిసి పలు ప్రాంతాలలో మెక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం హరీశ్ బాబు మాట్లాడుతూ... ప్రదాని నరేంద్రమోదితన తల్లి పేరుతో ఓ మొక్క అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇందులో భాగంగా జూన్ 5 నుంచి ఆగస్టు 15వతేదీ వరకు ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పేరుతో కనీసం ఒక మొక్కనునాటి దానిని సంరక్షిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్సన్, కేశవ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటిసతీశ్, పట్టణ అధ్యక్షుడు జింకాచంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబుళేశు. మైనార్టీ నాయకులు నబీరసూల్ పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కారం అందుకున్న విద్యార్థిని చైత్ర

గుడిబండ జూన్ 5 ప్రభాతవార్త



తండ్రి కూతుళ్ళను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలో గృహ నిర్మాణ శాఖలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న నరసింహామూర్తి కుమార్తె చైత్ర పదవ తరగతిలో 569 మార్కులు సాధించడంతో ప్రతిభ పురస్కారానికి ఎంపికైంది. ఈ సందర్భంగా పెనుగొండ నియోజక వర్గం లోని గుట్టూరు గ్రామంలో గురువారం జరిగిన జ్యోతిరావు పూలే అంబేద్కర్ ప్రతిభ పురస్కార ఉత్సవాల్లో పదవ తరగతిలో 569 మార్కులు సాధించిన వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహామూర్తి, కుమార్తె చైత్రలను హైకోర్టు లాయర్ శివరామకృష్ణ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాన్ని అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని చైత్ర తండ్రి నరసింహామూర్తి మాట్లాడుతూ తమ కుమార్తె 10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మహాత్మారావు పూలే అంబేద్కర్ ప్రతిభ పురస్కారానికి ఎంపిక కావడం అందులో భాగంగా తమ కుమార్తెను పురస్కార నిర్వాహకులు జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## బాచుపల్లిలో అగ్నిప్రమాదం

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త



మండలంలోని బాచుపల్లి గ్రామంలో జంగాల పుల్లయ్య అనే వ్యక్తికి చెందిన బిందెల షెడ్డులో అగ్నిప్రమాదం సంభవించింది. షెడ్డులో వున్న చిన్న గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు వ్యాపించాయి. మంటలు ఆర్పేందుకై స్థానికులు శతవిధాల ప్రయత్నించినా ఫలితం శూన్యమైంది. ఈ సంఘటనలో షెడ్డులో వున్న బైకు, బిందెలు, కోళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఫలితంగా దాదాపు నాలుగు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం సంభవించిందని బాధితులు తెలిపాడు.

అగ్నిప్రమాదం జరిగిన దృశ్యం

## బిజెపి ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

గుంతకల్లు, జూన్ 5 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

భారతీయ జనతా పార్టీ (బిజెపి) పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కసాపురం రోడ్డు దుర్గమ్మ దేవాలయం వెనుకవైపు, శివాలయం దగ్గర మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు వడ్డే రమేష్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు మాతృమూర్తి పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా రక్షించిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిమి రామాంజనేయులు, గుర్రం సూర్యనారాయణ, వెంకటరాఘవ, నారాయణరెడ్డి, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

వజ్రకరూర్ జూన్5 ప్రభాతవార్త



విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన గ్రంథాలయాలు మునెమ్మ

గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని మునెమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం తరగతులను ఘనంగా ముగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినిత్యం శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ క్రీడలు, పుస్తక పఠనం, యోగ కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విద్యార్థులు శిక్షణ తరగతులను చక్కగా సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ముగింపు సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపైపోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల అందజేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో అంబేద్కర్ అవార్డు గ్రహీత బెంజిమెన్, రీసెర్చ్ పర్సన్ మహబూబ్ బాషా, వలి పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి -డిఎస్పి శ్రీనివాస్



ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహిస్తున్న డిఎస్పి, సిఐలు

గుంతకల్లు, జూన్ 5 ప్రభాతవార్త

బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డిఎస్పి శ్రీని వాస్ ముస్లిం మత పెద్దలకు సూచించారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ ను పురస్కరించుకొని గురువారం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో డిఎస్పి శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మత పెద్దలకు పలు సూచనలు, సలహాలు చేశారు. అలాగే గోవధ నిషేధ చట్టం, జంతువుల దిగుమతి గురించి వివరించడం జరిగింది. ముస్లింలకు హిందువులు కూడా సోదర భావంతో సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు బి.మనోహర్, ఏపి మస్తాన్, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు యువత భవిష్యత్తును మార్చే భాండాగారాలు.

### గ్రంథాలయ అధికారి శీనా నాయక్.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గ్రంథాలయ అధికారి శీన నాయక్

తాడిమర్రి జూన్ 5 (ప్రభాతవార్త)

గ్రంథాలయాలు బావి పౌరుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే భాండాగారాలని అందులో లభించే విలువైన పుస్తకాలు చదవడం వల్ల పోటి పరీక్షల్లో ప్రతిభను చాటుకోవచ్చని గ్రంథాలయాధికారి శీనా నాయక్ పేర్కొన్నారు. గురువారం తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెటర్నరీ డాక్టర్ స్వర్ణలత ఆర్ డి టి టీచర్ సాకే రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిత్రలేఖనం, వకృత్వ, వ్యాసరచన, తదితర పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు తగిన బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని రక్షిస్తే అదే మనకు శ్రీరామరక్ష

### - మున్సిపల్ చైర్మన్ సుధేష్ బాబు

పావగడ, జూన్ 5 ప్రభాతవార్త

చెట్లను విరివిగా పెంచి పర్యావరణాన్ని రక్షిస్తే అదే మనకు శ్రీరామరక్ష అని పావగడ మున్సిపల్ చైర్మన్ సుధేష్ బాబు పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు మనం నివసించే చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ప్రతి ఇంటికి ఒక చెట్టును నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు మున్సిపల్ చీఫ్ ఆఫీసర్ జాఫర్ షరీఫ్ మాట్లాడుతూ పావగడ మున్సిపాలిటీని ప్లాస్టిక్ ముక్త మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని దీనికి అందరూ సహకరించాలన్నారు ప్లాస్టిక్ నుంచి పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయని వాటితో అనేక రోగాలు వచ్చే అవకాశాలు న్నాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు అనంతరం పట్టణంలోని ఇందిరా క్యాంటీన్ ప్రాంగణంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలిన్ తాజ్, మున్సిపల్ మాజీ అధ్యక్షులు రాజేష్, వేలురాజ్, కౌన్సిలర్లు గుర్తి నాగరాజ్, బాలసుబ్రహ్మణ్యం ,హెల్త్ ఇన్స్పెక్టర్ శంషుద్దీన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చెట్లే ప్రగతికి మెట్లు

### - ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.

### కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా

అనంతపురం రూరల్, జూన్ 05 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా

సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయతుల్లా తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయతీ సచివాలయం 1 పరిధిలో ఆయన గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లే ప్రగతికి మెట్లని కావున సమాజంలో నివసించే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సమ రక్షిస్తేనే గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం కలిగి ఆరోగ్యంగా జీవించ గలరని మా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యో గులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం తనిఖీ



చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రంలో తయారైన ఎరువును పరిశీలిస్తున్న అధికారులు

అనంతపురం రూరల్ జూన్ 05 ప్రభాతవార్త

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రం లో వర్మీ కంపోస్టో ఎరువును తయారుచేసి గ్రామంలో కావలసిన రైతులకు అందజేయడం జరుగుతు ఒదని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. గురువారం అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామంలోని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాన్ని వారు గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తో కలిసి సందర్శించి వాటిలోని వానపాముల నుంచి తయారైన ఎరువును పరిశీలించి, గ్రామంలోని పలు వీధుల్లో కార్మికులు ప్రజల నుంచి సేకరించిన తడి పొడి చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి తడి పొడి చెత్తను సేకరించి వాటిని చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి వాటి నుంచి ఎరువును తయారుచేయడం జరిగిందని తయారుచేసిన ఎరువును గ్రామంలో కావలసిన రైతులకు అందజేశామన్నారు. సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం పదిలం

అనంతపురం రూరల్, జూన్ 05 ప్రభాతవార్త



ప్రజలతో కలిసి యోగాతో యోగా చేస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలం కురుకుంట గ్రామంలో నివసించే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతిరోజు ప్రతి ఒక్కరు యోగ చేయడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చునని డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తెలియజేశారు. గురువారం గ్రామ సచివాలయంలో యోగ శిక్షణ పొందుతున్న ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి మాట్లాడుతూ యోగాతో మానసిక ప్రశాంత ఆనందం, ఆరోగ్యం సాధ్యమని తెలియజేశారు. యోగ ఎలా చేయాలి, మెలుకులను వారు యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు సంఘం నాయకుడు నారాయణస్వామి, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనంత రూరల్ మండలంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న ఏవో శశికళ.

అనంతపురం రూరల్, జూన్ 05 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలంలో ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని కందుకూరు మరియు ఇటుకులపల్లి గ్రామాలలో చేపట్టడం జరిగిందని అందులో భాగంగా జాహ్నవి కీటక శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం రెడ్డిపల్లి వారు వేరుసెనగ, కంది, శెనగ, బత్తాయి పంటలలో వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ మరియు నీటి యాజమాన్యం గురించి తెలిపారు. చందన రెడ్డిపల్లి,అందిస్తున్న సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. డా.శ్రీనివాస్ వారు పశుపోషణ పరిశోధన స్థానం, సిద్ధారాపురం నుంచి అందిస్తున్న సేవలు గురించి తెలిపారు. డా. రఘుకరన్ వారు కోళ్ల, పొట్టేల యాజమాన్య పద్ధతుల, తెలియచేశారు. ఉష వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ కందుకూరు వారు పథకాల పై తెలియచేశారు.శశికళ మండల వ్యవసాయ అధికారిని భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని రైతులకు సూచించారు.ఉద్యాన విస్తరణ అధికారి జి.రామాంజనేయులు వారు ఉద్యానవన పథకాల పై అవగాహన కలిపించారు. ప్రపంచ వాతావరణ దినోత్సవం సందర్భంగా రైతు సేవ కేంద్రలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జాహ్నవి, రేకులకుంట, డా.శ్రీనివాస్, సిద్ధారాపురం, డా. రఘు కరణ్, సిద్ధారాపురం, డా ఉష,కందుకూరు, బి.చందన, శ్రీమతి శశికళ గారు, టెక్నికల్ వ్యవసాయ అధికారి సాయిలక్ష్మి, ఉద్యాన విస్తరణ అధికారిజి.రామాంజినేయులు, ఆత్మ అనురాధ ,వ్యవసాయ విస్తరణ అధికారి బి.మురళికృష్ణ ఆర్. ఎస్. కె సిబ్బంది పావని పద్మావతి,హేమ, అపర్ణ,శ్రావణి,నవనీత,వెటర్నరీ అసిస్టెంట్లు మాధవ,నరేష్ జడ్.బి.యన్.ఎఫ్ సిబ్బంది ఉమాశంకర్, ఓబుళపతి, చంద్రాయుడు,ప్రియాంక, సంజీవరెడ్డి, ముత్యాలప్ప రామమోహన్, సుశీలమ్మ, వణురుస్వామి, రమ్య టీడీపీ నాయకులు రాగేమురళి,ఓబిరెడ్డి రాజేంద్ర,క్రిష్టయ్య, భాస్కర్ నరసింహారెడ్డి,రాజేంద్ర బాలకృష్ణారెడ్డి ఆదినారాయణ, ఓబులేసు రైతు సంఘం పెద్దిరెడ్డి, గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్లను అడ్డుకున్న ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లు..!

- వేల రూపాయలు ట్యాక్సులు కడుతూ బాడుగలు లేక తాము నష్టపోతున్నామని ఆవేదన - నిత్యం 26 అనధికారిక ట్యాక్సీలు తిరుగుతున్నా ఆర్టీసీ డీఎం, ఆర్టీవో పట్టించుకోవడంలేదని విమర్శ

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త


ప్రయాణీకులను ఎక్కించుకోవడానికి ఆర్టీసీ బస్టాండ్ ముందు నిలిపిన కారును అడ్డుకొంటున్న ప్రైవేటు వాహనాల డ్రైవర్లు

పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌వద్ద ప్రయాణీకులను ఎక్కించుకొంటున్న కార్లను (ప్రైవేటు, అనధికారిక ట్యాక్సీలు) ఉరవకొండ పట్టణానికి చెందిన ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లు గురువారం ఉదయం అడ్డుకున్నారు. ఉరవకొండ నుండి అనంతపురానికి నిత్యం పదుల సంఖ్యలో కార్లు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో తమ వాహనాలకు బాడుగలు రాక తీవ్రంగా నష్టపోతున్నామంటూ కార్లను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు వాహనాల యజమానులు, డ్రైవర్లు విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ-అనంతపురం ట్రిప్పులు కొట్టే కొత్త షోరూమ్ కార్లు 26 వరకు ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయని దీనివల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. కార్లను ఆర్టీసీ బస్టాండ్ ముందు వైపునే ఉంచి ఆర్టీసీ ప్రయాణీకులను తమ వాహనాల్లోకి ఎక్కించుకొని వెళుతున్నా అటు ఆర్టీసీ డిపో మేనేజర్ గాని, ఇటు ఆర్టీవోగాని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తాము తమ వాహనాలకు ప్రతి 3 నెలలకు ఒకసారి 8,960 రూపాయలు రోడ్ ట్యాక్స్ కడుతున్నామని అయితే అనధికారిక వాహనాల వల్ల తమకు బాడుగలు లేక నష్టపోవాల్సి వస్తోందన్నారు. అనధికారిక వాహనాల కారణంగా ఆర్టీసీ సంస్థకు కూడా రోజుకు 1.25 లక్షల రూపాయలు నష్టం వాటిళ్లుతోందని అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారుల్లో ఎలాగో చలనం లేదు కనుక తామే వాహనాలను అడ్డుకోవాల్సి వచ్చిందని వారు పేర్కొన్నారు.


ప్రైవేటు వాహనాలదారుల అసోసియేషన్ కార్యాలయంవద్ద గలాబా దృశ్యం

## పెన్నహోబిళంలో కాలిపోయిన ఆర్ఎంపీ డాక్టర్ మృతదేహం గుర్తింపు

- పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్న పోలీసులు

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త


పూర్తిగా కాలిపోయిన మంజునాథరెడ్డి మృతదేహం


ఘటనా స్థలంలో పెట్రోల్ క్యాన్, కాలిపోయిన మొబైల్ ఫోన్

మండల పరిధిలోని పెన్నహోబిళంలో శరీరం పూర్తిగా కాలిపోయిన ఆత్మకూరుకు చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మంజునాథరెడ్డి (33) మృతదేహాన్ని స్థానికులు గురువారం గుర్తించారు. వారి ద్వారా సమాచారం అందుకున్న యుపీఎస్ సీఐ బి.మహానంది సిబ్బందితోపాటు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి సమీపంలోనే మృతుని ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మంజునాథరెడ్డి అవివాహితుడని అతనికి తండ్రి లేదని, సోదరి వివాహితురాలని తల్లితో కలిసి ఉంటున్నాడని గత కొంత కాలంగా వృత్తి పరమైన సమస్యలతోపాటు పెళ్లికాలేదన్న విషయమై బాధపడుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తు ద్వారా తెలిసిందని సీఐ తెలిపారు. ద్విచక్రవాహనంలో పెన్నహోబిళంకు వచ్చి ఆమిద్యాలకు వెళ్తే రోడ్డు ప్రక్కన ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని ఉంటాడని భావిస్తున్నామన్నారు. మృతుడు రెండు రోజుల క్రితం చివరిగా బంధువులకు ఫోన్ చేసి మాట్లాడాడని తెలిసిందన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని వారి పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి శుక్రవారం ఘటనా స్థలంలోనే మృతదేహానికి శవ పరీక్షలు చేయించి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని సీఐ బి.మహానంది వివరించారు.

## చెట్లు వానలకు పిలుపు

- మొక్కలు నాటిన ఏపిఓ, నాయకులు

అగళి, జూన్ 5 ప్రభాతవార్త


మొక్కలు నాటుతున్న దృశ్యం

పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అగళి మండలంలో విరివిగా మొక్కలు నాటారు. కసాపురం గ్రామంలో ఏపిఓ మంజునాథ్‌తో కలిసి వైసిపి నాయకులు మొక్కలు నాటడంతోపాటు, మొక్కలు నాటడం వల్ల మొక్కలవల్ల కలిగే లాభాలను ప్రజలకు వివరించారు. పర్యావరణ దినోత్సవం పైర్యాలీలు నిర్వహించారు. చెట్లువానలకు పిలుపని, ప్రతిఒక్కరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని మొక్కలను నాటాలన్నారు. మొక్కలు మంచి ఆక్సీజన్ ఇవ్వడంతోపాటు, పండలను, కలపను ఇస్తాయన్నారు. చెట్ల వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రతి విద్యార్థి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటాలని ఏపిఓ మంజునాథ్ అన్నారు. విద్యార్థులే కాక ప్రజలు సైతం మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఏ గిరీష్; ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, శ్రీనివాస ఆచార్, శివన్న, కృష్ణప్ప, కాంతరాజు, రామచంద్ర, ఈసి ఈరన్న, మంజునాథ్, ఈరశాకప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఈరలక్కప్ప అవాక్కులు.. చవాక్కులు పేలడం మానుకో

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైఎస్ఆర్ సిపి - టిడిపి నాయకులు

అగళి, జూన్ 5 ప్రభాతవార్త


విలేకర్లతో మాట్లాడుతున్న జడ్పిటిసి, టిడిపి నాయకులు

వైఎన్ఆర్‌సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుపై అవాకులు, చవాకులు పేలడం అవినీతికి పాల్పడ్డారని మాట్లాడటం దయ్యాలు వేలాలు వల్లించినట్లు ఉందని జడ్పిటిసి ఉమేష్, తెలుగుదేశం నాయకులు అన్నారు. అవినీతికి వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి కేరాఫ్ అడ్రస్ మడకశిర నియోజకవర్గ మారిందని, మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి ప్రతి పనికి, ప్రతి ఉద్యోగానికి చివరికి ఎంపిటిసి, సర్పంచు, జడ్పిటిసి టికెట్లు ఇవ్వడానికి కూడా డబ్బులు తీసుకున్న ఘనత వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యేదని అవినీతి గురించి ఈరలక్కప్ప మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వారి నాయకులపై అవినీతి చేసిన దానిపై ఎన్ని కేసులు ఉన్నాయో ఒకసారి తిరిగి చూసుకోవాలని, ఎవరిపైనైనా బాధ్యత యుతమైన వ్యక్తిపై మాట్లాడే సమయంలో ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని, ఒకప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా దళితుల హక్కుల కోసం పోరాడింది ఎంఎస్.రాజు అని అలాంటి నాయకునిపై లేనిపోని అబాండాలు వేయడం మానుకోవాలన్నారు. 11 నెలల్లో నియోజకవర్గం జరిగిన అభివృద్ధి, సంక్షేమంలో ఎలా దూసుకుపోతోందో దానిని చూసి ఓర్వలేక మా ఎమ్మెల్యేపై విమర్శిస్తున్నారని అన్నారు. సోలార్ విద్యుత్‌ప్లాంట్‌తోపాటు, ఇండస్ట్రియల్ ఏరియా, పరిశ్రమల ఏర్పాటు రత్నగిరి, రాళ్లపల్లి, రిజర్వాయర్లు మంజూరు చేయించడం విరివిగా సిమెంట్ రోడ్లు వేయించడం, నియోజకవర్గంలో పదుల సంఖ్యలో బోర్లు తవ్వించడం, పైసా లంచం లేకుండా రైతులకు వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేసినందుకా ఎమ్మెల్యే ఎంఎస్.రాజుపై విమర్శలను మానుకోకపోతే గట్టిగా బుద్ధి చెబుతామని, జడ్పిటిసి ఉమేష్‌తోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిపి నరసింహయ్య, మాజీ సర్పంచు లింగప్ప, మాజీ సర్పంచు రవికుమార్, ప్రధాన కార్యదర్శి జయరామ్, బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, భూతరాజు, శివన్న, మల్లిక, కృష్ణప్ప, లోకేష్, దాసప్ప, మంజునాథ్, మల్లిక, ఎస్సీ సెల్ అధ్యక్షులు భూతరాజు తదితరులు ఘాటుగా హెచ్చరించారు.

## నేటి నుంచి జూన్ 30 వరకు మెగా డీఎస్సీ పరీక్షలు

5 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

45186 మంది అభ్యర్థులు పరీక్షకి హాజరుకానున్నారు

కొత్తచెరువు జూన్ 05 ప్రభాతవార్త.


జీ కృష్ణప్ప డిఇఓ

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ 2025 పరీక్షలు నేడు ఆరో తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించబడతాయని డీఈవో జీ కృష్ణప్ప తెలిపారు ఈ మెగా డీఎస్సీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటలవరకు, అలాగేమధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం5 గంటల వరకు పరీక్షలు ప్రతిరోజు రెండు విడతలలో నిర్వహించబడతాయి ఉమ్మడి అనంతపురంజిల్లాలో తాడిపత్రి, గుత్తి, పుట్టపర్తిలలో ఒక్కొక్క పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అలాగే బెంగళూరులో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు జిల్లాలో మొత్తం 45 వేల186 మంది విద్యార్థులు ఎస్జీటీ పరీక్ష రాయనున్నారు అభ్యర్థులు వారి హాల్ టికెట్లతో పాటు ఒక గుర్తింపు కార్డుతో 1 గంట 30 నిమిషాలు ముందు పరీక్ష కేంద్రానికి హాజరు కావాలి పరీక్ష కేంద్రాల అడ్రస్లకు సంబంధించి పూర్తి వివరాలను https://deoananthauramu.blog-spot.com నందు ఉంచడమైనది పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, వైద్య సేవల కోసం ఏఎన్ఎం లను కేటాయించడం జరిగింది మరిన్ని వివరాల సమాచారంకోసం csc.ap.gov.in వెబ్సైట్ నందు పొందుపరచడమైందనీ డిఇఓ జీ కృష్ణప్ప తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మడకశిర వైకాపా సమన్వయకర్త


వివాహ వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

అమరాపురం జూన్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం గ్రామానికి చెందిన మూగజ్జ కుమారుడు శాంత కుమార్ కు అనంతపురం పట్టణానికి చెందిన నాగవేణితో హేమావతి శ్రీ హెంజారు సిద్దేశ్వర స్వామి సన్నిధిలో వివాహం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హెంజరు సిద్దేశ్వర స్వామినిదర్శించుకొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఈరలక్కప్పని పూలమాల శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, కో అప్షన్ మెంబర్ రసూల్ బాషా, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ నరసింహరాజు, ఐటీ వింగ్ తాలూకా అధ్యక్షులు చిత్తన్న, అమరాపురం మాజీ సర్పంచ్ జోగేంద్ర, స్థానిక నాయకులు బీడీ మూర్తి, మాజీ డీలర్ సిద్దేష్, భైరప్ప, ఆర్ నరసింహరాజు, నిద్రఘట్ట మంజునాథ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహరాజు, మోరుబాగల్ యంజారప్ప తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు

బెలుగుప్ప, జూన్ 5 ప్రభాతవార్త


మొక్కలు నాటుతున్న ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జున


నక్కలపల్లి గ్రామంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

మండల కేంద్రంలో ప్రపంచ పర్యవరణ దినోత్సవం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిడిఓ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శి మల్లికార్జునలు పిహెచ్‌పి ఆవరణంలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనం పీల్చే గాలి, వర్షాలు రావడం చెట్ల వల్లేనని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వల్ల మనం-వనంగా మారుతాయని, కాబట్టి ఎక్కువగా మొక్కలను నాటేందుకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను నిషేదించాలని తెలియజేశారు. గ్రామాలో సైతం ప్లాస్టిక్ వ్యర్థాలు అధికంగా వాడుతున్నారని, ఈ ప్లాస్టిక్ ప్రభుత్వమే బ్యాన్ చేసినా కూడా ప్రైవేట్ వ్యాపారస్తులు ఈ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ నిషేదించడానికి కృషి చేయాలన్నారు. అందులో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తిక్ కుమార్‌రెడ్డి, డాక్టర్ ప్రియాంక, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, ఏపిఓ మురళీకృష్ణ, బాలాజీ, అనిల్, ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

**నక్కలపల్లిలో పర్యవరణ దినోత్సవం :** పర్యవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నక్కలపల్లి గ్రామంలో సర్పంచు రామిరెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పంచాయితీ కార్యదర్శి శ్రీరాములు, వెంకటరామిరెడ్డిలు పాల్గొని మొక్కల ఉపయోగాలు, పర్యవరణ రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధికి సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## చెల్లెలు పై సోదరుల దాడి...!

ఇద్దరిపై కేసు నమోదు చేసిన పోలీసులు...!

ధర్మవరం, జూన్ 5(ప్రభాతవార్త)

పట్టణంలోని గూడ్స్ షెడ్ కొట్టాలలో జయలక్ష్మి అనే మహిళపై ఆమె సోదరులు మల్లికార్జున, ఈశ్వరయ్యలు దాడి చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. జయలక్ష్మి తల్లి ఓబుళమ్మ ఆమె సోదరుల వద్ద ఉంది. జయలక్ష్మీ తరచూ తల్లిని చూడటానికి వెళ్తుండటంతో ఎందుకు మా ఇళ్ల వద్దకు" వస్తున్నావంటూ సోదరులు జయలక్ష్మీపై దాడిచేశారు. దీంతో జయలక్ష్మీ టూటౌన్ పోలీసులకు పిర్యాదు చేయగా పోలీసులు వారిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

## జీవన ఎరువులతోనే వ్యవసాయ పొలాలు సారవంతం

-వానవోలులో రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు-రైతు సేవా కేంద్రాల్లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్

గోరంట్ల, జూన్ 5 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

ఆధునిక వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందడానికి రైతులు నిపుణుల సలహా పాటించాలని శాస్త్రవేత్తలు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ మాధవిలు రైతులకు పిలుపునిచ్చారు. మండలంలోని వానవోలు, వానవోలు తాండా గ్రామాల్లో గురువారం రైతు సేవాకేంద్రాల్లో "వికసిత్ కృషి సంకల్ప అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం ఎలా సాధించాలి అనే అంశంపై రైతులకు సూచించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగకు ప్రత్యామ్నాయంగా కంది, ఆముదం పంటలు వేసుకోవాలని ఆముదంలో ఐసిహెచ్ 5 రకము వర్షాధారంగా ఎకరాకు 56 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుందని తెలియచేశారు. రసాయన ఎరువులకు బదులుగా జీవన ఎరువులను (పి.యం.డి.ఎస్) మరియు పచ్చిరొట్టె ఎరువులను, సేంద్రియ ఎరువులను పంటలకు వేయడం వల్ల నేలసారం పెరిగి మంచి దిగుబడులు రైతు పొందవచ్చని తెలియచేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా జీవామృతం, ఘన జీ వామృతం పంటలకు వేయడం ద్వారా పురుగుమందుల వాడకం తగ్గించవచ్చని సూచించారు. పశువులకు వచ్చే వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన వైద్య మెళకువలు మరియు దాణా వాడకం, పశుగ్రాసం పెంపకం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఏపిసిఎన్ఎఫ్ సభ్యులు, పలువురు పాల్గొన్నారు.

## మల్లెల రాతిగుట్టలో ప్రాచీన ఆలయాలు

-ప్రజలు, ప్రభుత్వ సహకారంతో నాటి ఆలయాలు పునర్నిర్మించాలి -చరిత్రకారుడు మైనాస్వామి పిలుపు

గోరంట్ల, జూన్ 5 ప్రభాతవార్త


ప్రాచీన ఆలయాన్ని సందర్శిస్తున్న చరిత్రకారుడు

గోరంట్ల మండలం వానవోలు రహదారి సమీపంలోని మల్లెల రాతిగుట్టపై గల ప్రాచీన ఆలయాలను పునర్నిర్మించడానికి పరిసర గ్రామాల ప్రజలు ముందుకు రావాలని చరిత్రకారుడు మైనాస్వామి పిలుపునిచ్చారు. గోరంట్ల, మల్లెల, వానవోలు, గుంటిపల్లి తదితర గ్రామాలకు చెందిన కొందరితో కలిసి చరిత్రకారుడు మల్లెల రాతిగుట్టపై గల రెండు ప్రాచీన ఆలయాలను గురువారం సందర్శించారు. ధన దురాశపరులు నిధుల అన్వేషణ పేరుతో గర్భగుడి మరియు మహ మండపంలో దాదాపు 6 నుండి 8 అడుగుల గుంతలు తవ్వి వుండడాన్ని సందర్శకులు చూసి ఆవేదన చెందారు. ఇటువంటి ప్రాచీన ఆలయాల్లో గుప్త నిధులు వుండే అవకాశమే లేదని మైనాస్వామి చెప్పారు. రెండు గర్భగుడులు మూల విగ్రహాలు లేక వెలవెలబోతున్నాయి. విజయనగర ఆలయ నిర్మాణ శైలికి చెందిన రెండు ఆలయాలు చక్కగా వున్నప్పటికీ గోడలు పగులగొట్టి, గుంతలు తవ్వి దుండగులు ధ్వంసం చేశారు. రాతిగుట్ట తూర్పు వైపున వున్న రెండవ వెంకటపతి దేవరాయల సామాన్య శకం 1638 నాటి శాసనం ఆలయాల చరిత్రను, భూముల దానాలను, ఆలయ నిర్వహణ వంటి విషయాలను తెలుపుతున్నట్టు చరిత్రకారుడు వివరించారు. మల్లెల పరిసరాల గ్రామాల ప్రజలు ముందుకు వస్తే ఆలయాల పునర్నిర్మాణానికి అవసరమైన నిధుల సమీకరణకు తాను కృషి చేస్తానని మైనాస్వామి పేర్కొన్నారు. ప్రజలు సహకరిస్తే దేవాలయాల సమీపంలో తాను ఒక యోగ ఆశ్రమాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తానని ఎస్‌పివిఎం కళాశాల ప్రిన్సిపాల్ భక్తవత్సలం తెలిపారు. దేవాలయాలను సందర్శించిన వారిలో గుంటిపల్లి వెంకటశివారెడ్డి, సత్యనారాయణరెడ్డి, వానవోలు బాలకృష్ణ, గోరంట్ల మస్తాన్, తదితరులు వున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త


రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన దృశ్యం

గుత్తి పట్టణం లోని తాడిపత్రి రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్ల కార్తీక్ (25) అనే యువకుడు మృతి చెందాడు. యాడికి మండ లం కొట్టాలపల్లికి చెందిన కార్తీక్ తన స్నేహితుడితో కలిసి ఓ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు బైక్ పై గుత్తికి వచ్చాడు. జంగాల కాలనీ సమీపంలో ఎదురుగా వస్తున్న మరో బైకు పరస్పరం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఎగిరి రోడ్డుపై పడ్డ కార్తీక్‌పై లారీ వెళ్లడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురు గాయాల పాలు కాగా వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మొక్కలు నాటిపర్యావరణాన్ని కాపాడుదాం


మొక్కలు నాటుతున్న దృశ్యం

అమరాపురం జూన్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం ఎంపీడీవో కార్యాలయం ఆవరణ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అమరాపురం ఎంపీపీ ఈరన్న, టిడిపి మండల కన్వీనర్ గణేష్, వ్యవసాయ అధికారి మంజునాథ్, పరిపాలన అధికారి ఆరాధ్య, మండల ఈ ఓ ఆర్ డి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మొక్కలను పెట్టి నీరు పోసి మొక్కలునాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడితే సృష్టిలో జీవరాశులకు మునగడ సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమం నందు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, అమరాపురం టిడిపి నాయకుడు నాగరాజు, మంజు యాదవ్, డి మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చన్నప్ప, తమ్మడేపల్లి టిడిపి పంచాయతీ కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచ్లు హనుమంతరాయ, శకునప్ప మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత--జడ్జి అశోక్‌కుమార్


మొక్కలు నాటిన జడ్జి ఆర్.అశోక్‌కుమార్

మడకశిర జూన్ 05 ప్రభాతవార్త;

పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని మడకశిర జూనియర్ సివిల్ జడ్జి ఆర్.అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జడ్జి ఆర్.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది స్థానిక కోర్టు ఆవరణంలో గురువారం మొక్కలు నాటారు. అనంతరం జడ్జి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరింటెండెంట్ బికె.మురళీకృష్ణ, న్యాయవాదులు గోవర్ధన్‌రెడ్డి, క్రిష్టప్ప, సురేష్ రాజు, గోవిందప్ప మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈ ఆఫీసును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ జూన్ 5 ప్రభాతవార్త,

పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు . అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతూ : నియోజకవర్గంలో ఉన్న రైతులు ఎవరైతే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు తీసుకున్నారు ఆ రైతులందరికీ వారం రోజు లోపల ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించి మెటీరియల్ లను ఖీ రైతులకు అందజేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు . గురువారం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యుత్ శాఖ అధికారులతో రైతులకు ఇచ్చినటువంటి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మెటీరియల్ ను సంబంధించి విషయం అడిగి తెలుసుకున్నారు .మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి వ్యవసాయం. చేసే రైతన్నలకు వ్యవసాయ బోర్లకు నియోజకవర్గంలో దాదాపు 300 ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి వ్యవసాయం చేసే రైతులు ట్రాన్స్ఫార్మర్లకు సరిపడే మ్యాచింగ్ మెటీరియల్ విద్యుత్ పోల్స్ కండక్టర్ విద్యుత్ కేబుల్ వీ క్రాసారం అర్థింగ్ పైపులు. వ్యవసాయ రైతులు విద్యుత్ బోర్లకు సంబంధించి రైతులు ఎవరు బయట డబ్బులను చెల్లించి పరికరాలను కొనకూడదని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు రైతులకు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

వజ్రకరూరు జూన్ 5 ప్రభాతవార్త


మొక్కను నాటి పూజ చేస్తున్న ఎంపీడీవో శివాజీ రెడ్డి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఎంపీడీవో శివాజీ రెడ్డి అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎన్ఆర్ఈజీ ఎస్, వెలుగు కార్యాలయ సిబ్బంది తో కలిసి ఆయన మొక్కలను నాటారు. వేగంగా జరుగుతున్న పట్టణాభి వృద్ధి, నగరాభివృద్ధి లతో అడవులు కనుమరుగవుతున్నా యన్నారు. దీంతో వాతావరణం లో పలుమార్పులు సంభవించి ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. దీనివలన ఆరోగ్య సమస్యలతో పాటు జీవన వ్యవహార శైలిలో సైతం మార్పులు సంభవించాయన్నారు. దీనినిఅరికట్టేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఇంటివద్ద ఖాళీ స్థలాలలోనూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీకాంత భాయి టి ఏ లు ఓం శేఖర్, నాగరాజు, వన్నప్ప వెలుగు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన లక్ష్యాలతో విద్యార్థులు అత్యున్నత స్థాయికి చేరుకోవాలి

బిసివిఅధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ


సభలో మాట్లాడుతున్న మాట్లాడుతున్న బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివరామకృష్ణ

పెనుకొండ జూన్ 5 ప్రభాతవార్త

ఉత్తమమైన ఆశయాలతో విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని గుట్టూరు గ్రామంలో హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ జన్మదిన వేడుకలు బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలో దేవాలయం మసీదు చర్చలలో ప్రార్థన చేసి సర్వమత గురువులు దీవెనలు అందుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివి 500 మార్కులు పైబడి సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పూలే అంబేద్కర్ ప్రతిభ పురస్కారాల మహోత్సవం నిర్వహించి 50 మంది విద్యార్థిని,విద్యార్థులకు శాలువాలు కప్పి పురస్కారాలు మెమెంటోలు అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజన చైతన్య వేదిక ద్వారా శివరామకృష్ణ అనేక సేవాక్రమాలతో ప్రజల హృదయాలలో నిలిచారని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల సమస్యలు తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసే ప్రజానాయకుడు శివరామకృష్ణ అని కొనియాడారు. శివరామకృష్ణ మాట్లాడుతూ 18వ శతాబ్దంలోనే పూలే దంపతులు విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచి విద్యాభివృద్ధికి కృషి చేశారని, అంబేద్కర్ అనేక రకాలుగా వివక్షతకు గురైనప్పటికీ విద్యతోనే జ్ఞానం అని చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఇలాంటి వారి అడుగుజాడల్లో మనం పయనించాలని, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలతో చదివి అత్యున్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. కార్యక్రమంలో చామలూరు రాజగోపాల్, దాసానిపల్లి కొల్లాయప్ప, ఉమ్మర్ ఫారూఖ్ , బహుజన చైతన్య వేదుక బృందం, రవి, రొద్దం బాబు, హిందూపురం నాగార్జున, ఆనంద్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఈశ్వర్, సోమందేపల్లి సూరి, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప, ఆంద్రూస్, క్రిస్టఫర్, కొల్లప్ప, బి.మారుతి ప్రసాద్ ,బోయ బాబు, లక్ష్మనాయక్, విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు, భోజనం చైతన్య వేదిక సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రీయ వయోశ్రీ యోజన ఉపకరణాల అంచనాకై 15న ప్రత్యేక శిబిరం

**-మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

విభిన్న ప్రతిభావంతులకు, వయో వృద్ధులకు రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద అవసరమైన ఉపకరణాల అంచనాకై కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీన ఆదివారం ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు వారికి అవసరమైన వినికిడి లోపం వారికి వినికిడి యంత్రాలు, చేయి, కాలు లేని వారికి కృత్రిమ అవయవాలు లేదా మూడు చక్రాల సైకిళ్ళు, వీల్ ఛైర్లు, బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్ళు, వృద్ధులకు చేతి కర్రలు తదితరలను అందించడానికి అంచనా వేయడం జరుగుతుంద్నారు. నియోజకవర్గంలోని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ సూచించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**- నిస్వార్థ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ**

**- ప్రభుత్వాసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటిక సభ్యులు**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త



పట్టణంలో మొక్కలతో ర్యాలీ నిర్వహిస్తున్న నిస్వార్థ సభ్యులు, విద్యార్థులు

పర్యావరణ పరి రక్షణ మనందరి బాధ్యతని నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఉరవకొండ పట్టణంలో నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులతో కలిసి మొక్కలు చేతబట్టి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక 50 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణంలో వివిధ రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందర, పబ్లిక్ ప్రదేశాలు, దేవాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. సింగల్ టైం యూస్డ్ ప్లాస్టిక్ వినియోగించవద్దని, భోంచేయడానికి ప్లాస్టిక్ పేట్లు కాకుండా అరిటాకులను వినియోగించాలని, టీ, కాఫీలు తాగడానికి ప్లాస్టిక్ గ్రాసులను వినియోగించవద్దని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్ర సంకల్పాలకు తోడుగా నిలుద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ సభ్యులు రాము, జయరాం, వీరేష్, సాయి, చంద్రశేఖర్, దావుద్, బాబు, శ్రీవాణి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో సీట్ల భర్తీకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం

**-పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త

చిన్నముష్టూరు గ్రామంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6,7,8,9 తరగతులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీకు పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని పాఠశాల ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీట్ల కోసం ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ప్రవేశాల కోసం రిజిస్ట్రేషన్ ఫీజును ఈనెల 20వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఆన్‌లైన్‌లో 10 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని గతంలో ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు పాఠశాల స్థాయిలో 24న పరీక్ష ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 25న విడుదల చేసి 26న ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుందని ప్రిన్సిపాల్ వివరించారు.

# అనుచితంగా ప్రవర్తించిన సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేయాలి

**- బీసీవై పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న బెస్త పవన్‌కుమార్

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ ధర్నా చౌక్‌వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్‌తో అనుచితంగా ప్రవర్తించిన సీఐ సత్యనారాయణను వెంటనే విధుల నుండి సస్పెండ్ చేయాలని ఆ పార్టీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన రామచంద్ర యాదవ్‌ను పోలీసులు అడ్డుకోవడం సరైంది కాదన్నారు. జాతీయ ప్రభావం వై ప్లస్ భద్రత ఉన్న రాజకీయ పార్టీ అధ్యక్షుడి హోదా కల్గిన వ్యక్తిపట్ల సీఐ సత్యనారాయణ దురుసు ప్రవర్తనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనలో తరహాలోనే పోలీసులు ఇప్పటి సంకీర్ణ ప్రభుత్వంలోనూ దారుణంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఘటనపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సీఐ సత్యనారాయణపై చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బెస్త పవన్‌కుమార్ డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాలు అనర్థదాయకం, చట్టరిత్యా నేరం

**- రాకెట్లలో జరిగిన అవగాహ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త




రాకెట్లలో బాల్య వివాహాలపై జరిగిన అవగాహన కార్యక్రమం దృశ్యం

బాల్య వివాహాలు అనర్థదాయకం, చట్టరిత్యా నేరమని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో గురువారం బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి ప్రజలకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ అమ్మాయిలకు 18 సంవత్సరాల వయసు నిండాకే పెళ్లి చేయాలని సూచించారు. బాల్య వివాహాలవల్ల బాలికల చదువుతోపాటు ఆరోగ్యం పాడవుతుందన్నారు. చనిపోయిన పిల్లలు పుట్టడం, పుట్టాక చనిపోవడం, తక్కువ బరువుతో పుట్టడం లాంటివి ఎరిగే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. కొంతమంది గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చేయించుకొని గర్భంలో ఉన్నది ఆడ, మగ అని తెలుసుకొని ఆడ బిడ్డ అయితే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరిత్యా నేరమని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారితోపాటు చేసిన వారు కూడా శిక్షార్హులేనని వివరించారు.

# నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో లో ఓల్టేజీ సమస్యకు చెక్

**-ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు

పట్టణంలోని 11వ వార్డు ఉల్లిగడ్డల వీధి వెంకటేశ్వర సినిమా హాల్ వెనుక కాలనీలో సుదీర్ఘ కాలంగా స్థానిక ప్రజలు ఎదురొంటున్న లో ఓల్టేజీ సమస్య నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో పరిష్కారమైంది. కాలనీలో లో ఓల్టేజీ సమస్య గురించి స్థానిక టీడీపీ నాయకులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి విద్యుత్‌శాఖ అధికారులకు సమస్య పరిష్కరించాలని ఆదేశించడంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయగా లో ఓల్టేజీ సమస్య పరిష్కారం అయింది. దీంతో స్థానిక ప్రజలు మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 112వ బూత్ కన్వీనర్ శంకర సుదర్శన్, స్థానిక నాయకులు దాసేటి రాంబాబు, హనుమంతరెడ్డి, మంగళ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేదం, చట్టరిత్యా నేరం

**- పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్**

ఉరవకొండ, జూన్ 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

ఆవులు, దూడలు, ఒంటెల నిషేదం, చట్టరిత్యా నేరమని చట్టం ఉల్లఘించిన వారిపై జంతు హింస నివారణ చట్టం-1960, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేదము, పశు సంరక్షణ చట్టం-1977ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. గోవధకు పాల్పడిన, అందుకు తోడ్పడినవారు చట్టరిత్యా శిక్షార్హులని ఈనెల 7వ జరిగే బక్రీద్ సందర్భంగా గోవధగాని, గోవుల అక్రమ రవాణాగాని జరుగకుండా నిఘా కొనసాగిస్తున్నామన్నారు. ఈ విషయమై పశు సంవర్ధకశాఖ ఉరవకొండ డివిజన్‌లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నామన్నారు. ధ్రువీకరణ పత్రం లేకుండా ఏ పశువునూ వధించరాదని ముఖ్యంగా గోవులు పాలు ఇవ్వకపోయినా, ఇతర పశువులు వ్యవసాయానికి పనికి రాకుంటే అటువంటి వాటిని వధించాలంటే ముందుగా పశుసంవర్ధకశాఖ శాఖను సంప్రదించి ధ్రువీకరణ పత్రం తప్పని సరిగా పొందాల్సి ఉంటుందన్నారు. పశువులను వధించాలంటే ఇంటిలో కాకుండా వదశాలలోనే వధించాలని సూచించారు. గోవులు, దూడలు, ఒంటెలు వధించకుండా డివిజన్ వ్యాప్తంగా గట్టి నిఘా కొనసాగిస్తున్నామని డీడీ డాక్టర్ జి.వెంకటేష్ వివరించారు.

# మాజీ సర్పంచు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మృతి

అగళి, జూన్ 5 ప్రభాతవార్త



మృతి చెందిన నాగరాజు

మండల పరిధిలోని పి.బ్యాడిగెర పంచాయితీ మాజీ సర్పంచు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు (88) అనారోగ్యంతో మృతి చెందారు. నాగరాజు మృతికి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ, వైఎస్ఆర్‌సిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలు పంపిణీ

అగళి, జూన్ 5 ప్రభాతవార్త



అద్దాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి అద్దాలను జడ్పిటిసి ఉమేష్ పంపిణీ చేశారు. దాదాపు 150 మందికి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్ అనంతరం అద్దాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్లు నిర్వహించగా కంటి ఆపరేషన్ అనంతరం అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. బెంగుళూరు శంకర్ ఆసుపత్రి వారు ఆపరేషన్లు నిర్వహించారని, ఆపరేషన్‌కు పోయిన వారికి ఎలాంటి ఖర్చులు లేకుండా ఉచితంగా ఇళ్లకు వదిలిన అనంతరం అద్దాలను సైతం పంపిణీ చేసినట్లు తెలిపారు.

# టింబట్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో సేంద్రియ విత్తనాల స్టాల్

చెన్నేకొత్తపల్లి, జూన్ 05(ప్రభాతవార్త



స్టాల్స్ ప్రారంభిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం, టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యం లో, చెన్నె కొత్తపల్లి లోని చింతవనం కార్యాలయం నందు పర్యావరణ పరస ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, సేంద్రియ వ్యవసాయపద్ధతిలో మహిళారైతులు, విత్తనాలునుపండించి విత్తనా భ్యాసం ఏర్పాటుచేసుకుని, విత్తనస్టాల్‌ను, టింబక్ట్‌కలెక్ట్‌సంస్థ, వ్యవస్థాపకులు బబ్లుగంగోలి, మేరీ వట్టం ,ప్రారంభించారు, పర్యావరణ, సంబంధించిన స్టాల్, విత్తనాలస్టాల్, కల్పవల్లి అటవీఉత్పత్తుల స్టాల్, సేంద్రియ ఎరువులు కషాయల స్టాల్, రాయలసీమ వాటర్‌ప్రాజెక్ట్‌స్టాల్, జీవనోపాదులు ఉత్పత్తుల స్టాల్, చిరుధాన్యాల స్టాల్, ప్రారంభించారు, ఈ సందర్భంగా మేరీ వట్టం మాట్లాడుతూ, ఈప్రాంతంలోని ఉమ్మడిభూములలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమం చేపట్టాలని, ఈ ప్రాంతం యొక్క పర్యావరణాన్ని సంరక్షించే బాధ్యత మన అందరి మీద ఉందని పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా టిబట్టు కలెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య, మొక్కల నాటే కార్యక్రమం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా చిన్న పిల్లలు ఏది నిజం అని నాటకం రూపంలో ప్రదర్శించారు, అలాగే కోలాటం, చెక్కభజన, ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో, ప్రోగ్రాం మేనేజర్స్, పేరూరు శ్రీకాంత్, గొంది మహేష్, రమేష్ కుమార్, కల్పవల్లి సీఈవో చిరంజీవి, సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర...

**ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే మా బాధ్యత**



**మెళవాయి గ్రామంలో పల్లెనిద్రలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,**

మడకశిర టౌన్ జూన్ 5 ప్రభాతవార్త

సామాన్యుడిలా ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రజల సమస్యలను పరిష్కరించడానికే "పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు .అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని మెలవాయి గ్రామంలో నిర్వహించిన "పల్లెనిద్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రతిఒక్కరినీ పలకరిస్తూ.. ప్రభుత్వ పథకాలు అందుతున్నయ లేదా అంటు అధికారులు అందుబాటులో ఉంటున్నారా అని ప్రజలకు అడిగితెలుసుకున్నారు. అనంతరం తాగునీరు, డ్రైనేజీ, వీధిదీపాలు, పెన్షన్లు, రేషన్‌కార్డుల వంటి సమస్యలను గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. గ్రామంలోని సొంత ఇల్లు లేని వారి లిస్టు ఆరు రోజుల లోపల తయారు చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ స్థులకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు హామీ ఇచ్చారు. రాత్రి వరకు ప్రజాసమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలోనే బస చేశారు. ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్సీ,సామాన్యుడిలా పల్లెనిద్ర కార్యక్రమంలో ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, క్లస్టర్ ఇన్చార్జులు నాగరాజు, నరేష్ కన్నా, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, సుబ్బారెడ్డి,డీలర్ నరసే గౌడ్, సోము, రామకృష్ణ, హనుమంతరాయప్ప, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అందించాలి

వజ్రకరూర్ జూన్ 5 ప్రభాతవార్త



తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రసంగిస్తున్న సిపిఎం నాయకులు

కౌలు రైతులకు బ్యాంకు రుణాలు అందించడంతోపాటు ప్రభుత్వము అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని సిపిఎం నాయకులు గురువారం మండల కేంద్రం లోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కౌలు రైతులకు అండగా నిలవాలని రైతులకు వర్తింపజేసే పథకాలన్నీ కౌలు రైతులకు అందజేయాలని డిమాండ్ చేశారు. విత్తన వేరుశనగ పంపిణీని వెంటనే చేపట్టాలన్నారు. గుర్తింపు కార్డులను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ముష్టూరు వెంకటేష్,సురేష్,ప్రధాన కార్యదర్శి ఎంకే కృష్ణమూర్తి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పెద్దన్న సుధాకర్ బీమా,బండయ్య, మహిళా రైతులుపాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటిన పరిటాల శ్రీరామ్..

**మీ వలన ప్రభుత్వానికి ఇబ్బంది రాకూడదన్న శ్రీరామ్ ..**

**ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు కు పరిటాల శ్రీరామ్ సూచన....**

ధర్మవరం రూరల్ జూన్ 5 ప్రభాతవార్త



ఎంపీడీఓ కార్యాలయంలో మొక్కలు నాటిన శ్రీరామ్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయి మనోహర్ ఇతర అధికారులు నాయకులకు తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు విరివిగా నాటి..వాటిని మనం కాపాడుకోకపోతే.. రేపు స్వచ్ఛమైన గాలిని కూడా డబ్బు పెట్టి కొనే పరిస్థితి వస్తుందని కరోనా సమయంలో ఆక్సిజన్ ఎంత కొరత ఏర్పడిందో మనందరికీ తెలుసన్నారు. మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే.. ఎక్కడ చిన్న స్థలం ఉన్నా అక్కడ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు. అదే సమయంలో మానవాళికి ప్రమాదకంగా మారిన ప్లాస్టిక్ ను కూడా పూర్తిగా నిషేదించాలన్నారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వ్యర్తాలు కనిపిస్తున్నాయని.. ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు ధర్మవరం మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ఇటీవల జరిగిన పనులు.. కొన్ని ఫిర్యాదులపై చర్చించారు. ఉపాధి హామీ ద్వారా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నా.. కూలీలకు పని కల్పించాలన్నా మీ పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. మీరు సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు. లేదంటే ఆ ఆరోపణలు ప్రభుత్వం మీద పడుతాయన్నారు. ఎక్కడ ఎలాంటి అక్రమాలు జరిగినా ఈ ప్రభుత్వం ఉపేక్షించే పరిస్థితి ఉండదని శ్రీరామ్ స్పష్టం చేశారు.

# చాబాలలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

వజ్రకరూరు జూన్ 5 ప్రభాతవార్త



టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో శివాజీ రెడ్డి

మండలంలోని చాబాల గ్రామంలో గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీ నాయకులతో కలిసి ఎంపీడీవో శివాజీ రెడ్డి ముందుగా ఆయన రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వాలంబన ప్రభుత్వం ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుని కుటుంబాన్ని పోషించుకోవడంతో పాటు ఆర్థికంగా బలపడాలని మహిళలకు ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మహిళను అభ్యున్నతి ధ్యేయంగా,వారుఆర్థికంగా ఎదగడానికి, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం మహిళలకు ఎంతగా ఉపాధి కరంగా ఉంటుందని మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి అన్నారు.సచివాలయం పరిధిలోని సుమారుగా 150 మంది కి పైగా టైలరింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జంగం పంపాతి స్వామి, లింగమూర్తి, ధర్మపురి సుబ్బరాయుడు, ధర్మపురి రంగనాయకులు,ఎన్ మహేష్, చంద్రశేఖర్, కురువ గోపాలు, కురువ కేసన్న, గాదలింగ, దాసరి నాగరాజు, నరసింహులు, ఎల్లప్ప, కురువ గోపాలు, జీకే రాంబాబు,బోయ మూర్తి,బోయ ఓబులేసు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యక్షుడిచేత ప్రతిభావంత ఎస్సీ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులకు సన్మానం చేస్తున్న దృశ్యం

అమరాపురం జూన్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం నందు గురువారం అంబేద్కర్ యువక సంఘం ఉపాధ్యక్షుడు నాగోనపల్లి శివకుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆయనచేతులమీదగా 202425 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ శ్రేణిలో మార్కులు సాధించిన ఎస్సీ విద్యార్థులకు మెమెంటో అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని అంబేద్కర్ మృతి వనం నందు నిర్వహించినారు.అంబేద్కర్ యువక సంఘం సభ్యులు సమక్షంలో శివకుమార్ మాట్లాడుతూ విద్యనుప్రోత్సహించాలనే లక్ష్యంతో విద్యార్థులకు మెమెంటోఅందజేశామన్నారు. ముఖ్య అతిథులుగా మండల అంబేద్కర్ స్మృతి వనం అధ్యక్షుడు ఎ.నారాయణ,ప్రసాద్,తిప్పయ్య, బిజెపి హనుమంతప్ప, నరసింహమూర్తి, దేవరాజు,రఘు,నవీన్ కుమార్, ఉప్పార్లపల్లిశివన్న, రామఛంద్రప్ప, మంజు, హనుమంతరాయ, మల్లేష్ వర్మ, కుమార్ ,సురేష్,శకునప్ప,నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగోనపల్లి శివకుమార్ దంపతులకు జన్మదిన వేడుకల సందర్భంగాఅభిమానులు ఘనంగా సన్మానం చేసికేక్ కట్ చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత పదవి పొందాలన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ప్రతి ఒక్కరూ కొంత విరాళాన్ని అందజేసి చదువుకోలేని నిరుపేద విద్యార్థులకు చేయూతనందించడానికి కృషి చేద్దామని వక్తలు పిలుపునివ్వడంతో దీనికి అంబేద్కర్ కుటుంబ సభ్యులు సమ్మతించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఎస్సీ విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానంలో మార్కులు సాధించిన వారికి ప్రతిభ పురస్కారం ఇవ్వడంతో పాటు పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన కమల దళ నేతలు

గోరంట్ల, జూన్ 5 ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్‌శేఖర్ నాయకత్వంలో గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోగోరంట్లమండల బిజెపిఅధ్యక్షుడు బోయలక్ష్మినారాయణ అధ్యక్షతన మెడికల్ ఆఫీసర్ ఉషతో చెట్లు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, మేదర శ్రీనివాసులు, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, భజంత్రీ, శంకర్, అశోక్, కాచర్ల హరీష్, లక్ష్మీనరసు, కాటేపల్లి నరేష్, గుంటిపల్లి చంద్ర, నగేష్, లక్ష్మణ్‌రెడ్డి, కళ్యాణ్‌కుమార్, డాక్టర్ తేజస్విని, హెడ్‌నర్స్ వెంగమాంబ, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలు

గోరంట్ల, జూన్ 5 ప్రభాతవార్త




మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

స్థానిక శ్రీకృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, ఎస్‌పివిఎం డిగ్రీ కళాశాలల్లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కళాశాలల ప్రిన్సిపాళ్ల భక్తవత్సలం, విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పిఒలు ఆజాద్, బాలమోహన్‌ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చే కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ల మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలియచేశారు. చెట్లు లేనిదే మానవుని మనుగడ సాధ్యం కాదని కనుక విరివిగా మొక్కలను నాటడమే కాక వాటిని సంరక్షణ చేయాలని అలాగే వున్న చెట్లను నరకకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అరవింద్, లక్ష్మీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవంపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, జూన్ 5 ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌక్ వద్ద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పిల్లల పార్కులో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఇ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాష, ఆర్ఐ సతీష్, కమలాకర్, గేట్స్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, మున్సిపల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని జక్కలచెరువు గ్రామంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ప్రభాకర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ రమేష్, టిపి రమేష్, ఎంపిటిసి నారాయణస్వామి, టిడిపి నాయకులు ప్రతాప్, వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

